www.jananinadam.com

RNI NO.TELTEL /12314

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

Follow :

Simultaneously published from Asifabad & Hyderabad.

ఎడిటర్ జాదవ్ రోహిదాస్ | సంపుటి : 1 సంచిక:154 | ఆది వారం 22-12- 2024 | పేజీలు: 5 వెల: రూ.3.00

విలెకర్లు కావలెను


జననినాదం

ప్రతి అక్షరం సామాన్యుడి అయుధవ తెలుగు దినపత్రిక

సమాజం,స్థానిక రాజకీయ అంశాలపట్లకనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,ఓర్పు,నేర్పుగల జర్నలిస్టులకు (జననినాదం) తెలుగుదినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తిగల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్పిన నెంబర్ 9550100197 9490111460

## డేంజర్ జోన్ లో ఢిల్లీ



న్యూఢిల్లీ, డిసెంబర్ 21,: దేశ రాజధానిని పొంగమంచు, కాలుష్యం ఇబ్బంది పెడుతున్నాయి. నెల రోజులుగా ఇబ్బంది పడుతున్న ఢిల్లీ వాసులను మూడు రోజులుగా పరిస్థితులు మరింత కష్టంగా, కఠినంగా మార్చాయి. మారిన వాతావరణం, పడిపోతున్న ఉష్ణోగ్రతలు ఊపిరి సడలకుండా చేస్తున్నాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం, ఢిల్లీలో మొత్తం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఉదయం 7:15 గంటలకు 442 వద్ద నమోదైంది, జాతీయ రాజధానిలోని అనేక ప్రాంతాలు 400 నుంచి 500 మధ్య స్థాయిలను నమోదు చేస్తున్నాయి.పొగ మంచు కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో విజిబిలిటీ 300 మీటర్లకు పడిపోయిన తర్వాత తక్కువ?విజిబిలిటీ విధానాలతో ప్రాంతం అంతటా దృశ్యమానత గణనీయంగా తగ్గింది. ఆనంద్ విహార్ (481), అశోక్ విహార్ (461), బురారీ క్రాసింగ్ (483), మరియు నెహ్రూ నగర్ (480) సహా ఢిల్లీలోని కీలక ప్రాంతాలు భయంకరమైన అఖఐ స్థాయిలను నివేదించాయి. అలీపూర్, జహంగీర్‌పురి మరియు ముండ్కా వంటి ఇతర ప్రముఖ స్థానాలు వరుసగా 443, 469 మరియు 473 అఖఐ స్థాయిలను నమోదు చేశాయి.ఎన్‌సీఆర్‌లోని పొరుగు ప్రాంతాలు కూడా పేలవమైన గాలి నాణ్యతను ఎదుర్కొన్నాయి, హర్యానాలోని ఫరీదాబాద్‌లో గాలి నాణ్యత స్థాయిలు 263, గురుగ్రామ్‌లో 392 మరియు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో 390, గ్రేటర్ నోయిడాలో 330, నోయిడా 364 వద్ద ఉన్నాయి. ఢిల్లీ?ఎన్‌సీఆర్‌లో 100 శాతం, 66 శాతం మధ్య హెచ్చుతగ్గులు ఉన్న తేమ స్థాయిలను ఎదుర్కొన్నందున తీవ్రమైన వాయు కాలుష్యం చల్లని వాతావరణ పరిస్థితులతో సమానంగా ఉంది.ఇక కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రత 5 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదైంది. ప్రశాంతమైన గాలులు మరియు అధిక తేమ నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిస్సారమైన పొగమంచుకు దోహదపడింది, కాలుష్య స్థాయిలను మరింత దిగజార్చింది. రాబోయే రోజుల్లో పొగమంచు వాతావరణం కొనసాగుతుందని, చలిగాలులు తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం హెచ్చరించింది.

తెల్లవారుజామున దృశ్యమానత తగ్గుదల మరియు చలి పరిస్థితులను గమనించవచ్చు. నివాసితులు ప్రమాదకర గాలి నాణ్యత మరియు ఆరోగ్య ప్రమాదాలతో పోరాడుతున్నందున కాలుష్య నియంత్రణ చర్యల తక్షణ అవసరాన్ని పరిస్థితి నొక్కి చెబుతుంది.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. 400 కంటే ఎక్కువ ఏయ్యూఐని 'తీవ్రమైనది'గా వర్గీకరిస్తుంది, ఇది నివాసితులందరికీ తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను హైలైట్ చేస్తుంది. కాలుష్య నిరోధక చర్యలను కఠినంగా అమలు చేయాలని అధికారులు కోరారు. నివాసితులకు, ముఖ్యంగా హాని కలిగించే సమూహాలకు బహిరంగ కార్యకలాపాలను పరిమితం చేయాలని సూచించారు.శీతాకాలం తీవ్రతరం కావడం మరియు కాలుష్య స్థాయిలు పెరగడంతో, పొగమంచుతో ఢిల్లీ?ఎన్‌సీఆర్‌ల యుద్ధం ఆందోళన కలిగిస్తోంది.



## కేటీఆర్‌కు చెక్ పెట్టేందుకు హరీశ్‌ను వాడుకుంటున్నారా?

**హైదరాబాద్, :** సిఎం రేవంత్ రెడ్డి కేటీఆర్- హరీశ్‌రావు మధ్య చీలిక తెచ్చే ఆట మొదలు పెట్టారా? హరీ శ్‌రావుతోనే కేటీఆర్‌కు చెక్ పెట్టే ప్లాన్ వేస్తున్నారా? అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం? హరీశ్‌రావు కోరిక మేరకే ఒఆర్ఆర్ లీజ్ టెండర్ల విచారణ జరి పిస్తున్నారా.? రేవంత్ వాఖ్యల వెనుక వ్యూహం అదేనంటూ పొలిటికల్ సర్కిల్స్‌లో పుకార్లు చక్కర్లు కొడుతోం ది.. ఏడాది క్రితం వరకు తిరుగులే ని పార్టీగా ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు అష్టకష్టాలను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం, ఆ త ర్వాత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వలస లు.. వరుస ఎదురుదెబ్బలతో గులా బీ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు కేసులు, విచారణలు కూడా విరుచు కుపడుతున్నాయి. గులాబీ బాస్ కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారు. పీకల్లోతు కష్టాల్లో ఉన్న కారు స్టీరింగ్ ను కేటీఆర్ తన చేతుల్లోకి తీసుకు న్నారు. ఇంతలో ఈ-కారు రేస్ కేసు స్పీడ్ బ్రేకర్‌లా అడ్డొచ్చిపడింది. ఈ- కారు రేసును మించిన వేగంతో కేసు దర్యాప్తు మొదలైంది.. కేటీఆర్‌ను ఎ-1 గా చేర్చి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసింది ఏసీబీ. మరోవైపు ఈడీ కూడా రంగంలోకి దిగి వివరాలు ఇవ్వాలం టూ ఏసీబీకి లేఖ పంపించింది. ఈ పరిణామాలు చూస్తుంటే.. ఏ క్షణంలో నైనా కేటీఆర్ అరెస్ట్ కావచ్చనే అను మానాలు రేకెత్తుతున్నాయి. ఓ వైపు ఈ-కారు రేస్ కేసు రైజింగ్‌లో ఉన్న టైమ్‌లో హఠాత్తుగా ఔటర్‌రింగ్ రోడ్డు లీజు టెండర్ల అంశం తెరపైకి రావడం తో రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఔటర్ రింగ్ రోడ్డును గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 7వేల కోట్ల రూపాయలకు ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ అంశంపై విచారణ జరిపిస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిం చడంతో ఇది ఎక్కడికీ దారితీస్తోం దోనన్న చర్చ జరుగుతోంది. ఒ.ఆర్. ఆర్ లీజ్ టెండర్లపై విచారణ జరిపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి పదే పదే హరీశ్‌రావు పేరును ప్రస్తావిం చడమే బిగ్ డిబేట్ పాయింట్‌గా మారింది. హరీశ్‌రావు కోరిక మేరకే ఒ.ఆర్.ఆర్ టెండర్లపై సిట్ విచారణ జరిపిస్తామని నొక్కి మరీ చెప్పడం వెనుక రేవంత రెడ్డి ఆంతర్యమేంటనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.. ఓఆర్ఆర్ లీజుపై అభ్యంతరాలుంటే.. రద్దు చేయండని హరీశ్‌రావు కామెంట్ చేస్తే.. హరీశ్‌రావు కోరిక మేరకు విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చెప్పడంలో ఏదో స్ట్రాటజీ ఉందనే అనుమానాలు బీఆర్ఎస్ కేడర్‌ను వెంటాడుతున్నాయి. సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యల్ని రాజకీయ వర్గాలు గుర్తు చేసుకుంటున్నాయట. తెలంగాణలో కేసీఆర్ ఉనికి లేకుండా చేస్తామని.. కేసీఆర్‌ను రాజకీయంగా మర్చిపోయే లా చేస్తామని రేవంత్ రెడ్డి చాలాసార్లు అన్నారు. హరీశ్‌రావును వాడుకొనే కేటీఆర్‌కు చెక్ పెడతామని హింట్ కూడా ఇచ్చారు. ఇప్పుడు హరీశ్‌రావు కోరిక మేరకే అని అనడంతో.. అప్పటి రేవంత్ మాటల్ని రివైండ్ చేసుకుంటు న్నారట. చెప్పినట్టే.. హరీశ్‌రావును వాడుకొని రేవంత్ తన పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేశారనే చర్చ ఊపందుకుంది. బావ-బావమరుదులకు మధ్య మనస్పర్థలు సృష్టించే రాజకీయ చదరంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలు పెట్టారన్న టాక్ వినిపిస్తోంది. ఔటర్‌రింగ్ రోడ్డు లీజ్ టెండర్లు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో జరిగాయి. అప్పుడు కూడా మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నారు. కాబట్టి ఒ.ఆర్.ఆర్ టెండర్ల తీగ లాగితే.. అది మళ్లీ కేటీఆర్‌కే ఉచ్చులా బిగుసుకునేలా చేస్తుందని టాక్.

## బీజేపీ జాతీయ అధ్యక్ష బాధ్యతలు రామ్ మాధవా.. కిషనా...



హైదరాబాద్, డిసెంబర్ 21: తెలుగు నేతలకు మరో అరుదైన చాన్స్. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా ఇద్దరి పేర్లను పరిగణలోకి తీసుకుంది బిజెపి హై కమాండ్. అయితే ఏపీకి చెందిన నేతకు దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం.బిజెపి జాతీయ అధ్యక్షుడు మారనున్నారు. ప్రస్తుతం జేపీ నడ్డా జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది ఆయన మార్పు అనివార్యంగా తెలుస్తోంది. కొత్త అధ్యక్షుడిని నియమించుకోవాల్సిన అవసరం ఉంది. మరోసారి జెపి నడ్డాకు అవకాశం ఇచ్చే ఛాన్స్ లేదని తెలుస్తోంది. ఈ తరుణంలో రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ప్రముఖంగా శివరాజ్ సింగ్ చౌహన్ పేరు వినిపించింది. అయితే ఈసారి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు పార్టీ పగ్గాలు అప్పగిస్తారని తెలుస్తోంది. బిజెపి దక్షిణాది రాష్ట్రాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. వచ్చే ఎన్నికల్లో కీలకమైన స్థానాలను దక్షిణాది రాష్ట్రాల నుంచి గెలుపొందాలని ప్లాన్ చేస్తోంది. ఈ తరుణంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన నేతలకు జాతీయ పగ్గాలు అప్పగించాలని భావిస్తోంది. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనుంది. అయితే ఇద్దరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఆ ఇద్దరూ ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న నేతలు కావడం గమనార్హం.తెలంగాణ నుంచి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనకు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని ఢిల్లీ అగ్రనేతలు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వ్యక్తి కిషన్ రెడ్డి. బిజెపి భావజాలం ఉన్న నేత కూడా. ప్రధాని నరేంద్ర మోడీ సమకాలీకుడు. అయితే నరేంద్ర మోడీ మాత్రం గుజరాత్ కు మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ఏకంగా ఈ దేశానికి ప్రధానమంత్రిగా మూడుసార్లు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డిని మార్చుతారని ప్రచారం నడుస్తోంది. ఆయన పేరును పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం.అయితే ఏపీకి చెందిన రామ్ మాధవ్ కు ఛాన్స్ అని తెలుస్తోంది. ఆర్ఎస్ఎస్ లో జాతీయస్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన రామ్ మాధవ్ 2014లో బిజెపిలో చేరారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. ఈయన తూర్పుగోదావరి జిల్లా అమలాపురానికి చెందినవారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. మైసూర్ యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రంలో పీజీ చేశారు. 1981లో ఆర్ఎస్ఎస్ లో చేరారు రామ్ మాధవ్. సమర్థవంతంగా తన సేవలు అందించగలిగారు. గత కొద్దిరోజులుగా బిజెపిలో యాక్టివ్ రోల్ ప్లే చేస్తున్నారు. ఏపీలో టీడీపీతో బిజెపి పొత్తు కుదర్చడంలో రామ్ మాధవ్ పాత్ర కీలకమని వార్తలు వచ్చాయి. 2014లో బిజెపి జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు రామ్ మాధవ్. ఆయనకు బిజెపి జాతీయ పగ్గాలు ఇవ్వాలని ఆర్ఎస్ఎస్ సిఫారసు చేసినట్లు సమాచారం. అటు బిజెపి అగ్ర నేతలు సైతం దీనికి సమ్మతించినట్లు ప్రచారం నడుస్తోంది. వచ్చే ఏడాదిలో జాతీయ అధ్యక్షుడు నియామకం ఉన్న నేపథ్యంలో.. రామ్ మాధవ్ పేరు ఖరారు చేస్తారని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## 2 రోజుల కువైట్ పర్యటనకు ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: ప్రధాని మోదీ ఇవాళ రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లారు. భారత్, గల్ఫ్ దేశాల మధ్య శాంతి, భద్రత, స్థిరత్వం ముఖ్యమన్నారు. సిరియాలో అసద్ బాషర్ ప్రభుత్వం నిర్వీర్యం కావడం, గాజాలో ఇజ్రాయి ల్ దాడులు పెంచిన నేపథ్యంలో.. ప్రధాని మోదీ గల్ఫ్ పర్యటన చేపట్టడం ఆసక్తిని పెంచింది. కువైట్ టాప్ నేతలతో చర్చలు జరపనున్నామని, రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచుకోనున్నట్లు వెల్లడించారు. సుమారు 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని కువైట్ పర్యటనకు వెళ్తున్నారు. రెండు దేశాల మధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలను గౌరవిస్తున్నట్లు చెప్పారు. వాణిజ్యం అంశంలో రెండు దేశాల మధ్య బంధం బలంగా ఉందన్నారు.

## అలా తీగలాగితే... కదులుతున్న రేషన్ డొంక




కాకినాడ, డిసెంబర్ 21,: కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం తరలిస్తున్నారనే ఆరోపణలతో సముద్రంలోనే నిలిపివేసిన స్టెల్లా షిప్ లో తనిఖీలు పూర్తి చేసిన అధికారులు.. అందులో రేషన్ బియ్యాన్ని గుర్తించినట్లు వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సముద్రంలోకి పరుగులు పెట్టిన జిల్లా యంత్రాంగం.. పవన్ ఎంట్రీతో మరింత అప్రమత్తమైంది. సముద్రంలో లోడింగ్ కోసం వేచియున్న నౌక దగ్గరకు వెళ్లిన అధికారులు.. దానిని పోర్టు నుంచి వెళ్లకుండా అడ్డుకుని తనిఖీలు నిర్వహించారు. దాంతో.. రేషన్ బియ్యం అక్రమ వ్యవహారం నిజమేనని తేలింది.పవన్ కళ్యాణ్ ఆదేశాలతో స్టేల్లా షిప్ ను నిలిపివేసిన అధికారులు.. అందులో 1,320 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఈ విషయాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు తీవ్రంగా పయత్నాలు చేస్తున్న జిల్లా యంత్రాంగం.. క్రమంగా అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తోంది. అందులో భాగంగా తొలుత స్టెల్లా నౌకలోని బియ్యం పైనే దృష్టి సారించింది. ఇక్కడ అధికారుల తనిఖీలు, వెల్లడైన అంశాలపై.. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, జేసీ రాహుల్ మీనా, ఎస్పీ ఎస్పీ విక్రంత్ పాటిల్ మీడియాకు వివరాలు అందజేశారు.ప్రజలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తూ కోట్లు ఆర్జిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక బృందం ఏర్పాటు చేయగా.. అనుమానాస్పద ప్రాంతాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నారు. డిప్యూటీ సీఎం తనిఖీల సమయంలో స్టెల్లా నౌకలో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. దాంతో.. పూర్తిగా నౌకను పరిశీలించి, తనిఖీలు నిర్వహించేందుకు ఐదు ప్రభుత్వ శాఖలకు చెందిన బృందాలు స్టెల్లా షిప్ లో 12 గంటల పాటు తనిఖీలు నిర్వహించాయి. అందులో.. 4,000 టన్నుల బియ్యాన్ని గుర్తించగా.. వాటి నుంచి శాంపిల్స్ సేకరించి ప్రభుత్వ ల్యాబ్ లకు పంపించారు. అందులో ముందుగా గుర్తించిన 640 టన్నుల రేషన్ బియ్యంతో పాటు అదనంగా మరో 680 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు.బియ్యంగా గుర్తించిన సరకును సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ ఎగుమతి చేసినట్లు అధికారులు గుర్తించారు. దాంతో.. అసలు వారు ఎక్కడి నుంచి, ఎలా పీడీఎస్ బియ్యాన్ని సేకరిస్తున్నారు అనే విషయమై పోలీసులు, అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ సంస్థను అడ్డుపెట్టుకుని ఎవరెవరు అక్రమ రవాణా చేస్తున్నారు. వస్తున్న డబ్బుల్లో ఎవరి వాటాలు ఎంత అనే విషయాలపైనా ప్రభుత్వ పెద్దలు గట్టిగానే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. కాగా.. స్టెల్లా షిప్ లో దొరికిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించిన ఉన్నతాధికారులు.. ఆ బియ్యాన్ని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. సముద్రంలోని షిప్ లో లోడ్ చేసిన బియ్యాన్ని పూర్తిగా తిరిగి ఒడ్డుకు చేర్చి.. ప్రభుత్వ గోదాములకు చేర్చుతామని కలెక్టర్ షన్మోహన్ ప్రకటించారు. ఈ బియ్యంతో పాటు యాంకరేజ్ పోర్ట్ లోని బాజీపో 1000 మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని లవాన్ కంపెనీ నుంచి ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉంచగా.. వాటిని సీజ్ చేశారు.డిప్యూటీ సీఎం ఆదేశాలు, స్వయంగా పర్యవేక్షిస్తుండడంతో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. రైస్ మిల్లుల దగ్గర నుంచి బియ్యం రవాణా చేసే ఆటోల వరకు అన్నింటిపై పోలీసు నిఘా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విధానాలు, ఉద్దేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కఠినంగా ఉంటామన్న అధికారులు.. ఎగుమతిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. నిజాయితీగా ఎగుమతులు చేసే వారికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సహకరిస్తాయని ప్రకటించారు.

## వేగంగా కొనసాగుతున్న లడ్డూ దర్యాప్తు



తిరుమల, : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో కల్తీ నెయ్యి వినియోగించినట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు స్పీడ్‌గా జరుగుతోంది. సీబీఐ నేతృత్వంలోని సిట్ బృందం ప్రాథమిక నివేదికను సుప్రీంకోర్టు బెంచ్‌కు సమర్పించినట్లు సమాచారం. ఆన్‌లైన్‌లో ద్వారా రిపోర్టును అందజేసినట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు సేకరించిన ఆధారాలు, దర్యాప్తు వివరాలు అందులో పొందుపరిచినట్టు తెలుస్తోంది. రిపోర్టు సమర్పించడానికి ముందు తిరుపతిలో మూడు రోజులు మకాం వేసింది సిట్ బృందం. తిరుమల లడ్డులో జంతు కొవ్వు కలిపారని సాక్షాత్ సీఎం చంద్రబాబు సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపే చర్యలు జరిగాయి అన్నది చంద్రబాబు నుంచి వచ్చిన ఆరోపణ. దీనిపై వైసీపీ అప్రమత్తం అయ్యింది. వెంటనే న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సిబిఐ నేతృత్వంలోని అత్యున్నత సిట్ బృందం దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని కోర్టులో వాదనలు వినిపించింది. దీనిపై స్పందించిన న్యాయస్థానం సిబిఐ నేతృత్వంలో రాష్ట్ర పోలీస్ అధికారులను సైతం భాగస్వామ్యం కల్పించింది. ఐదుగురితో సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఇప్పుడు అదే సిట్ బృందం లడ్డు కల్తీపై విచారణ చేపడుతోంది. తిరుపతిలోని తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సిట్ విచారణను వేగవంతం చేసింది. సిబిఐ జెడి నేతృత్వంలోని ఏర్పాటైన షిట్ లడ్డు తయారీ చేసే పోటును సైతం పరిశీలించింది. తిరుమలకు నెయ్యి టెండర్లు, కాంట్రాక్టర్ల ఖరారు పైన ఆరా తీసింది. తిరుమలకు నీ సరఫరా చేసిన కంపెనీలను సైతం పరిశీలించింది. ఏ ఆర్ డైరీలో విచారణ కొనసాగించింది. కొన్ని కీలక ఫైల్స్ ను సైతం స్వాధీనం చేసుకుంది. ఈ మొత్తం వ్యవహారంలో లారీ టాంకర్లకు సంబంధించి డ్రైవర్ల వాంగ్మూలం కీలకంగా మారింది. వారి నుంచి వివరాలు సేకరించి నమోదు చేసింది. ఈ మొత్తం విచారణలో పలు సంచలన విషయాలు వెల్లడయ్యాయి. దీనిపైనే ఒక నివేదికను సిద్ధం చేసుకుంది సిట్. నెయ్యి సరఫరా లోపాల పైన ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. నెయ్యి సరఫరా లో మధ్యలో కొన్ని కంపెనీల జోక్యాన్ని సైతం గుర్తించగలిగింది సిట్ బృందం. అదే సమయంలో నెయ్యి శాంపిల్స్ ను ల్యాబ్ లకు పంపించింది. అటు ప్రాథమిక విచారణ పూర్తికాగా.. అందుకు సంబంధించి నివేదికను తయారుచేసి సిట్ అధికారులు ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేసినట్లు సమాచారం. మొత్తానికైతే లడ్డు కల్తీ విచారణ దాదాపు తుది అంకానికి చేరుకుంది. నెయ్యి కల్తీ ఎక్కడ జరిగింది అనేదానిపై సమగ్రంగా నివేదించారట. సిట్ టీమ్‌లోని అధికారులు సర్వశ్రేష్ట త్రిపాఠీ, వీరేశ్ ప్రభు, మురళీ రాంబా, డాక్టర్ సత్యేన్ కుమార్‌లు శుక్రవారం తిరుపతిలోని సిట్ ఆఫీసుకు వచ్చారు. దర్యాప్తు నివేదిక సమీక్షించిన తర్వాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీబీఐ డైరెక్టర్‌కు వివరాలు తెలిపారు. అంతకుముందు మధ్యాహ్నం తర్వాత టీటీడీ ఈవో శ్యామలరావును కలిసింది సిట్ టీమ్. దర్యాప్తుకు కావాల్సిన సమాచారానికి స్టేట్మెంట్ రూపంలో తీసుకుంది. అందులో కీలకమైన ఏఆర్ డెయిరీ కల్తీ నెయ్యిని సరఫరా చేసినట్టు ఎలా నిర్ధారించారు? లడ్డూ నమూనాలు ఎన్డీడీబీకి పంపిన విషయం, ఆ తర్వాత నివేదికలోని అంశాలు తీసుకున్నారు. దీని తర్వాత మరొక ల్యాబ్ లో పరీక్షలు చేయించారా? లేదా వంటి సమాచారాన్ని టీటీడీ నుంచి తీసుకుంది. ముఖ్యంగా డెయిరీల నుంచి నెయ్యి కొనుగోలుకు సంబంధించి గతంలో ఎలాంటి ప్రమాణాలు పాటించారు? ప్రస్తుతం ఎలా ఉంది? మొత్తానికి ప్రాథమికంగా అయితే నివేదికను సిట్ ద్వారా సీబీఐ.. న్యాయస్థానానికి అందజేసింది.

## ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

### పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి

### జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్



ఖమ్మం : జాతీయ పెన్షనర్ల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు . ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి అని వారు అందించిన సేవలను స్ఫూర్తిని అధికారులుగా మేము గుర్తిరిగి సమర్థవంతంగా పనిచేయుటకు వారి అనుభవం మరువజాలమని అన్నారు . రిటైర్డ్ ఉద్యోగులు వివిధ రంగాలలో వారు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని అన్నారు . పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జాప్యం లేకుండా పరిష్కారం చేస్తామని అన్నారు . వారి సూచనలను , సలహాలను తీసుకుంటామని వారి ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని మీరు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక అమలు చేస్తామని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లాలోని సీనియర్ మోస్ట్ పెన్షనర్లను సన్మానించారు . ఈ సన్మానంలో సత్తుపల్లి , పెనుబల్లి , కల్లూరు , వైరా , తల్లాడ , ఏన్కూరు , మధిర , నేలకొండపల్లి , కూసుమంచి , ఖమ్మం నగరంలోని 30 మంది పెన్షనర్లను సన్మానించారు . రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా ఉద్యోగ విరమణ చేసి పది నెలలు అయినా వారికి రావలసిన గ్రాట్యూటీ కమ్యూనికేషన్ లీవెన్ క్యాష్మెంట్ జిపిఎఫ్ తదితర ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ పెనిషనర్లను తీవ్ర ఆవేదనలకు గురి చేస్తున్నదని అన్నారు . నేడు పెన్షనర్స్ డే అందుకు ముఖ్య కారణం రిటైర్డ్ ఉద్యోగి నకార కేంద్ర ప్రభుత్వంలో పెన్షన్ వివక్షనకు గురై సుప్రీంకోర్టు ద్వారా పెన్షన్ హక్కుగా సాధించిన దినానికి గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 పెన్షనర్స్ డే గా పెన్షనర్ల హక్కుల పరిరక్షణ దినంగా నిర్వహిస్తున్నామని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రజలకు అనేక రాయితీలు కల్పిస్తామని ఎన్నికల వాగ్దానం చేసి వాటిని అమలు చేయకుండా జాప్యం చేస్తూ ఉద్యోగ పెన్షనర్లను తీవ్ర వేదనలకు గురి చేస్తున్నారని అన్నారు . పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని రెండు లక్షల పెన్షనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆందోళనకు సిద్ధమవుతుందని ఈ ఆందోళనలో పెన్షనర్స్ మిత్రులంతా పాల్గొనాలని తెలిపారు . కరువు బత్యం పేరు రివిజన్ కమిటీ ప్రయోజనాలు కల్పించకుండా ఉద్యోగ విరమణ చెందిన నాడీ అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని తెలిపి నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న తీరుపట్ల పెన్షనర్లు తీవ్ర ఆవేదనతో ఉన్నారని అన్నారు . ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ప్రయోజనాలు కల్పించకపోగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ పెన్షనర్లకు ఇబ్బందులు కలిగే చర్యలను చేయటం దురదృష్టకరమని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అదే రకంగా రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను అందించి ఆ సేవలను కార్పొరేట్ దవాఖానాలలో అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు . జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ వి ఎస్ నర్సింహం మాట్లాడుతూ పెన్షనర్ల ప్రయోజనాలు ఎటువంటి జాప్యం లేకుండా ప్రతి నెల మొదటి తారీకునే పెన్షన్లు విడుదల చేస్తున్నామని వారికి రావలసిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే వాటి విడుదలకు చర్యలు తీసుకుంటామని పెన్షనర్లకు అండగా ఉంటామని తెలిపారు . సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ , జిల్లా ఆరోగ్య అధికారి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు . రిటైర్డ్ ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు తాళ్లూరి వేణు , టి.జనార్దన్ , సాంబశివరావు , దుర్గాదేవి , రఘుపతి రెడ్డి , కాజా మొయుద్దీన్ , ఎస్.పూర్ణచంద్రరావు , సి.బాబురావు , టి.జగన్మోహన్రావు , ఎం.సత్యనారాయణ , ఎన్.కృష్ణమోహన్ , వి.బాబురావు , ఆర్.వెంకటనారాయణ , రమేష్ , రాధాకృష్ణ , హనుమంతరావు , కృష్ణమూర్తి , ఆదినారాయణ , బసవరావు , బాబురావు , ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు . కూతురు కృష్ణమూర్తి , గణపతి రాజు , సత్యానందం తదితరులు పాడిన పాటలు సభికులను ఆనందింప చేశారు . సన్మాన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారులను సన్మానించారు . ఈ సదస్సులు జిల్లాలోని 1000 మంది పెన్షనర్లు పాల్గొన్నారు .

## కడపలో 15 మంది కార్పొరేటర్లు జంప్




కడప, : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు గట్టి షాక్ ఇస్తున్నారు సొంత పార్టీ నేతలు. ఇప్పటికే పార్టీ ఓటమితో తీవ్ర నైరాశ్యంలో ఉన్న ఆయనకు సొంత పార్టీ నేతల నుంచి ఊహించని దెబ్బ ఎదురవుతోంది. పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పి సైకిలెక్కుతున్నారు. ఇప్పటికే ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పలువురు వలస బాట పట్టారు. ఇప్పుడు కడప కార్పొరేషన్లోనే 15 మంది కార్పొరేటర్లు జగన్ మోహన్ రెడ్డి గుడ్ బై చెప్పి?సైకిల్ పార్టీ ఎక్కేందుకు సిద్ధమవ్వడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.కడప కార్పొరేషన్లో 50 మంది కార్పొరేటర్లు ఉండగా.. 48 మంది వైసీపీ వాళ్లే.. ఇండిపెండెంట్ కూడా వైసీపీలో కలిసిపోయారు. ఒకరు టీడీపీ, ఒకరు ఇండిపెండెంట్ గా ఉన్నారు. అయితే 6 నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందే పలువురు కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపారు. కడప ఎమ్మెల్యేగా టీడీపీ నుంచి మాధవి గెలిచారు. తర్వాత పలువురు కార్పొరేటర్లు టీడీపీలోకి వస్తామని చెప్పినప్పటికి ఎమ్మెల్యే మాధవి, ఆమె భర్త శ్రీనివాసరెడ్డి సుముఖత వ్యక్తం చేశారు.కడప వైసీపీలో జిల్లా అధ్యక్షుడు రవీద్రనాథరెడ్డి, మాజీ డిప్యూటీ సీఎ అంజాద్ బాషా, మేయర్ సురేశ్ బాబు మధ్య మూడుముక్కల ఆట నడుస్తోంది. కడప అసెంబ్లీ స్థానంపై రవీంద్రనాథరెడ్డి ఎప్పటి నుంచో కన్నేశారు. ఇటీవలే మేయర్ సురేశ్ బాబుకు జిల్లా అధ్యక్ష పదవి తొలగించి ఆయనకు కట్టబెట్టారు. ఇప్పుడు కార్పొరేషన్లో రవీంద్రనాథరెడ్డి మేయర్ వర్గాలుగా పలువురు కార్పొరేటర్లు ముద్రపడ్డారు. మేయర్ సురేశ్ బాబు అనుచరుడిగా ముద్రపడ్డ సూర్యనారాయణ ఇప్పటికే టీడీపీలో చేరారు. ఇపుడు మేయర్, మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా అధ్యక్షుడి వర్గంగా ముద్రపడ్డ కొందరు కార్పొరేటర్లు టీడీపీ గూటిలో చేరేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ముఖ్యంగా రెడ్డి కార్పొరేటర్లుగా ఉంటున్న కొందరు టీడీపీ జిల్లా అధ్యక్షుడితో టచ్లోకి వెళ్లి పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 15 మంది కార్పొరేటర్లు సైకిల్ ఎక్కనున్నారని సమాచారం. వీరందరిని ఒకేసారి కాకుండా వారం వారం టీడీపీలో చేరే విధంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్లాన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఎంపీ అవినాశిరెడ్డి కడపలోని తన స్వగృహానికి రావాలంటూ పలువురికి ఫోన్ చేయడంతో కొందరు కార్పొరేటర్ల కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఐదేళు రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు తమను ఎవరు పట్టించుకోలేదని అవినాశ్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అంజద్ బాషా, మేయర్ సురేశ్ బాబుతో ఎంపీ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. దీంతో అక్కడి రాజకీయం రసవత్తరంగా మారింది.

## ఎంపీ విజయసాయిరెడ్డి నా భార్యను లోబర్చుకున్నాడు

### న్యాయం చేయాలని ప్రజాదర్బార్‌లో లోకేశ్‌కు వినతి

అమరావతి,డిసెంబర్ 17 : వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అక్రమాలను బయటపెట్టి.. పోరాడుతున్నందుకు తనను బదిలీ చేయించారని, తన భార్యను లోబర్చుకొని విశాఖపట్నంలో రూ.1500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని శాంతి భర్త మదన్ మోహన్ ఆరోపించారు. విజయసాయికి డిఎన్ఎ పరీక్షలు నిర్వహించి వాస్తవాలు నిగ్గుతేల్చాలని మంత్రి నారా లోకేష్‌కు కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ విజ్ఞప్తి చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు. ఉండవల్లి నివాసంలో నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేష్‌ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. తాను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ (ఐఐపి)లో అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేస్తున్నానని, ఎంపీ విజయసాయి రెడ్డి తన భార్య కళింగిరి శాంతిని లోబర్చుకొని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్దఎత్తున భూములు కొల్లగొట్టారని ఆరోపించారు.

## ఢిల్లీలో తారాస్థాయికి వాయు పొల్యూషన్

న్యూఢిల్లీ, : దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి తీవ్ర స్థాయికి చేరింది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 400 మార్కును దాటింది. గాలి కాలుష్యానికి తోడు చలి తీవ్రతకూడా పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 5 డిగ్రీల కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ డేటా ప్రకారం.. ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 421గా నమోదయ్యాయి. నగరంలోని 37 మానిటరింగ్ స్టేషన్లలోని 26 స్టేషన్లు 400 మార్కును దాటాయి. జహంగీర్‌పురిలో ఏక్యూఐ లెవల్స్ 466గా నమోదయ్యాయి. ఆనంద్ విహార్‌లో 465, బవానా ప్రాంతంలో 465, రోహిణి ప్రాంతంలో 462, లజ్‌పత్ నగర్‌లో 461, అశోక్ విహార్‌లో 456, పంజాబి భాగ్‌లో 452గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. రాజధానిలో కాలుష్యం మరోసారి తీవ్రస్థాయికి చేరడంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గాలి నాణ్యత పెంచేందుకు చర్యలు చేపట్టింది. మంగళవారం నుంచి ఢిల్లీలో మరోసారి గ్రాఫ్ 4 ఆంక్షలను విధించినట్లు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించారు.

## అల్లు అర్జున్ ను సొంతం చేసుకొనే పనిలో

# వైసీపీ వర్సెస్ మెగా ఫ్యాన్స్

ఏలూరు, : సంధ్య థియేటర్ ఘటనలో టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్, ముందస్తు బెయిల్‌పై రిలీజ్ కావడం పెద్ద బర్నింగ్ టాపిక్ అయ్యింది. అటు తెలుగు రాష్ట్రాల్లో, ఇటు తెలుగు ప్రజలున్న ప్రతిచోటా, ఇక టాలీవుడ్‌లో అయితే ఏ రేంజిలో చర్చ జరిగిందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో 24 గంటల్లోనే బన్నీ బయటికొచ్చేశారు. దీంతో దొరికిందే ఛాన్స్ అంటూ ఎవరికి తోచినట్లు వాళ్ల మాట్లాడుకుంటూ ఉండగా, క్రెడిట్ కోసం మెగాభిమానులు, వైసీపీ క్యాడర్ మధ్య క్రెడిట్ ఫైట్ మొదలైంది. మెగా ఫ్యామిలీనే చేసిందని మెగాభిమానులు చెప్పుకుంటూ ఉంటే, కానే కాదని చేసిందంతా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డేనని వైసీపీ కార్యకర్తలు, అభిమానులు చెప్పుకుంటున్న పరిస్థితి. మధ్యలో అటు మెగాభిమానులకు, ఇటు వైసీపీకి గట్టిగా కౌంటర్ ఇస్తూ ఇక చాలు ఆపండ్రా బాబోయ్ బెయిల్ హైకోర్టు ఇచ్చిందన్న విషయం మరిచిపోయి కొట్టుకుంటున్నారేంటి? అంటూ కౌంటర్ ఇచ్చి పడేస్తున్నారు. దీనంతటికీ కారణం అల్లు అర్జున్ నియమించుకున్న న్యాయవాది సిర్గాపూర్ నిరంజన్ రెడ్డే. 1970 జూలై 23న నిర్మల్ జిల్లా సిర్గాపూర్‌లో విద్యాసాగర్ రెడ్డి, విజయలక్ష్మి దంపతులకు నిరంజన్ రెడ్డి జన్మించారు. హైదరాబాద్‌లో ఉన్నత విద్య పూర్తి చేసి పుణెలోని సింబయాసిస్ లా కాలేజీలో న్యాయవిద్య పూర్తి చేశారు. 1994 నుంచి సుప్రీం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 2016లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఆయనకు సీనియర్ న్యాయవాది హోదాను కల్పించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల తరఫున పలు కేసుల్లో స్పెషల్ సీనియర్ కౌన్సిల్‌గా పనిచేసి, రాష్ట్ర విభజన అనంతరం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులయ్యారు. అలా నిరంజన్ రెడ్డి వృత్తి చేస్తూ, సినిమాలు తీయడం, వ్యాపారాలు చేయడం ఆది నుంచీ చేస్తున్నదే. 2010 నుంచే సినిమాలు తీస్తున్న ఆయన, 2022లో మ్యాట్నీ ఎంటర్‌టైన్‌మెంట్ పేరిట నిర్మాణ సంస్థను కూడా స్థాపించారు. చిన్న చిన్న సినిమాలతో పాటు పెద్ద హీరోలతోనూ తీశారు. అక్కినేని నాగార్జునతో గగనం, వైల్డ్ లాగ్, మెగాస్టార్ చిరంజీవితో ఆచార్య సినిమాలను నిర్మించారు. వీటన్నింటికీ మించి చిరు అంటే విపరీతమైన అభిమానం, మెగా ఫ్యామిలీకి సంబంధించిన లీగల్ వ్యవహారాలు కూడా చూసుకుంటున్నారు. మరోవైపు వైఎస్ ఫ్యామిలీకి అత్యంత ఆప్తుడే. వైఎస్ మరణాంతరం వైఎస్ జగన్‌కు మరింత దగ్గరకావడం అక్రమాస్తుల కేసులు మొదలుకుని ఇప్పటి వరకూ ఏమున్నా చూసుకుంటూ వస్తున్నారు. దీనికి తోడు అటు వైఎస్ ఫ్యామిలీకి, ఇటు వైసీపీకి సంబంధించి లీగల్‌గా ఏమున్నా సరే నిరంజన్ రెడ్డే చూసుకుంటున్నారు. ఈ క్రమంలోనే నిరంజన్‌రెడ్డిని వైసీపీ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా 2022 మే 17న వైఎస్ జగన్ పెద్దల సభకు పంపారు. బన్నీ అరెస్ట్ అయిన నిమిషాల వ్యవధిలోనే అల్లు అరవింద్ నుంచి మెగాస్టార్‌కు ఫోన్ కాల్ వెళ్లిందని, ఆయన నేరుగా నిరంజన్ రెడ్డిని రంగంలోకి దింపారన్నది నడుస్తున్న చర్చ. తన హీరో, పెద్ద తలకాయ చెప్పడంతో వేరే పనులేమీ పెట్టుకోకుండా బెయిల్ వ్యవహారమే నిరంజన్ చూసుకున్నారని తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం బెయిల్ వచ్చేంత వరకూ మేనల్లుడి వ్యవహారాన్ని భుజానికెత్తుకొని చిరంజీవి చూసుకున్నారంటూ మెగాభిమానులు చెప్పుకుంటున్నారు. షూటింగ్‌లో బిజీబిజీగా ఉన్న చిరు మధ్యలోనే వదిలేసి హుటాహుటిన అల్లు అర్జున్ నివాసానికి చేరుకున్నారు. మూడు గంటలపాటు నిరంజన్ రెడ్డితో టచ్‌లోకి మినిట్ మినిట్ ఏం జరుగుతోందని చిరు తెలుసుకున్నారట. ఏం చేసైనా సరే అల్లు అర్జున్‌ను గంట కూడా జైలులో పెట్టకూడదని చిరు, అరవింద్ ఇద్దరూ న్యాయ నిపుణులు, లాయర్‌తో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సెట్ చేసుకుంటూ వచ్చారని ఈ క్రెడిట్ అంతా మెగా ఫ్యామిలీకే అని వస్తుందని మెగాభిమానులు చెప్పుకుంటన్న పరిస్థితి. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఇందులో కలుగజేసుకోవడంతో అంతా సవ్యంగా సాగిందని, నేరుగా ఆయన రాకపోయినా అన్నీ ఫోన్‌లోనే చూసుకున్నారని జనసైనికులు, కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికలు మొదలుకుని పుష్ప రిలీజ్ వరకూ వైసీపీ క్యాడర్, నేతలు అల్లు అర్జున్ ఆకాశానికెత్తుతూ వస్తున్నారు. ఎంతలా అంటే రానున్న ఎన్నికల్లో వైసీపీ కండువా కప్పేసుకుంటాడనేంతలా. ఆఖరికి బన్నీ అరెస్టుపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ట్వీట్ చేయడం ఇదొక చర్చకు దారితీసింది. అనవసర విషయాల్లో కలుగజేసుకోవడం, క్రెడిట్ కొట్టేయడానికి వైసీపీ ముందుంటుందనే విమర్శలు వెల్లువెత్తాయి. అయితే తన పార్టీ ఎంపీ, తన లీగల్ వ్యవహారాలు చూసుకునే వ్యక్తి నిరంజన్ రెడ్డికి జగన్ చెప్పడం వల్లే, ఆయన రంగంలోకి దిగారన్నది వైసీపీ చెప్పుకుంటున్న మాట. నేరుగా వైఎస్ జగన్ రంగంలోకి దిగడంతోనే బెయిల్ వచ్చిందని ఈ క్రెడిట్ అంతా జగన్‌దేనని, వైసీపీకే దక్కాలని క్యాడర్ చెప్పుకుంటున్న పరిస్థితి. థ్యాంక్యూ నిరంజన్ రెడ్డి అంటూ వైసీపీ ఆయన్ను దేవుడిలాగా చూస్తున్న పరిస్థితి. అటు మెగాభిమానులు, ఇటు వైసీపీ వీరాభిమానులు ఈ విషయంపైనే సోషల్ మీడియా వేదికగా పెద్ద ఫైట్ చేసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకూ అల్లు అర్జున్ అంటే అస్సలు పడని, కనీసం పుష్ప2ను కనీసం పట్టించుకోని మెగా ఫ్యామిలీ ఇంటికొచ్చి క్రెడిట్ కొట్టేస్తామంటే అస్సలు ఊరుకునే ప్రసక్తే లేదని వైసీపీ క్యాడర్ వాదిస్తోంది. ఇదంతా కాదు మా ఫ్యామిలీ మెంబర్ బన్నీ కావడంతో, ఇంటి, ఇండస్ట్రీ పెద్దన్నగా ఉన్న చిరంజీవి రాకతోనే ఇదంతా సాధ్యమైందని మెగాభిమానులు చెప్పుకుంటున్నారు. ఇలా ఎవరికి తోచినట్లు వాళ్లు విమర్శలు, ఆరోపణలు అంతకుమించి కౌంటర్లు ఇచ్చుకుంటూ సోషల్ మీడియాలో రచ్చ రచ్చే చేస్తున్నారు. థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌తో ప్రమేయం, ఏ మాత్రం సంబంధం లేకపోవడంతో బన్నీకి హైకోర్టు బెయిల్ ఇచ్చిందని ఫ్యాన్స్, బన్నీ ఆర్మీ అటు ఇటూ ఇద్దరికీ కౌంటర్ ఇచ్చి పడేస్తోంది. అల్లు అర్జున్ ఎంతైనా డబ్బున్నోడు గనుక జస్ట్ కొన్ని గంటల్లోనే అరెస్ట్, జైలు, బెయిల్, విడుదల అయ్యాడని సామాన్యుడి నోట వినిపిస్తున్న మాట. బన్నీ అరెస్ట్ మొదలు బయటికొచ్చేంతవరకూ జరిగినదంతా చట్టం, న్యాయం నత్తనడకన నడుస్తున్నాయనే చర్చ సైతం నడుస్తోంది

## వసతి గృహ విద్యార్థుల

# ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి

♦ **జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి21:** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో వసతి పొందుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం, వెనుకబడిన తరగతుల బాలుర వసతి గఅహాలను ఆకస్మికంగా సందర్శించి వంట గదులు, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని వసతి గృహసంక్షేమ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని, వంట చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యత గల నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. కాలం చెల్లిన, నాసిరకం సామాగ్రిని వినియోగించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అదనంగా 10 మూత్రశాలలు, సౌచాలయాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రియాజ్ అహ్మద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వసతి గృహసంక్షేమ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

జననినాదం,ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి21: ప్రభుత్వ పాఠశాలలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో గల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. విద్యార్థులు ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రత్యేక తరగతులలో విద్యార్థులు తమకు కలిగిన సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టలేదని హెచ్ ఎం మీద అదనపు కలెక్టర్ అగ్రం వ్యక్తం చేశారు. మరల పునరావఅతం కాకుండా చూడాలని ఆదేశించారు. మరియు హెచ్,ఎమ్, కి కంప్లెక్స్ హెచ్ ఎమ్ కి షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. అనంతరం గోలేటి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను



పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి,పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గంజాయి,నార్కోటిక్

# మత్తు పదార్థాలను పూర్తిగా అంతం చేయాలి

**జననినాదం,ఆదిలాబాద్ 21:** ఆదిలాబాద్ జిల్లాలో గంజాయి, తదితర నార్కోటిక్ మత్తు పదార్థాలను పూర్తిగా అంతం చేసేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా పాలనాధికారి ఛాంబర్ లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతోనార్కోటిక్-కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమావేశంలో కలెక్టర్ గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల బారిన ప్రజలు పడకుండా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సారథి కళాకారుల చే గ్రామ గ్రామాన గంజాయి, పొగాకు, తదితర వాటి పై క్షేత్రస్థాయిలో విస్తఅతంగా ప్రచారంగావించాలని అన్నారు.ఆయా శాఖలకనుగుణంగా ప్రజల్లో సారధి కళాకారులచే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.రవాణా, క్రయ విక్రయాలను నివారించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో డ్రగ్స్ నివారణ విషయం మీద వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందని, తరగతుల వారీగా యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బడికి రాని, బడి మానేసిన పిల్లల వివరాలు సేకరించి డ్రగ్స్ బారిన



పడకుండా పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని, వ్యవసాయ క్షేత్రాల్లో గంజాయి పెంచకుండా రైతులకు అవగాహన కల్పించాలని, పాఠశాలల పరిసర ప్రాంతాల్లో మత్తు చాక్లెట్లు, ఇతరత్రా పదార్థాల రూపంలో డ్రగ్స్ విక్రయాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అనే పదం వినపడకుండా గంజాయి పై ఉక్కు పాదం మోపాలని, అందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో జిల్లాలో గంజాయి ని అరికట్టేందుకు తమ వంతు కఅషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఈ ఏడాది 75 కేసులు నమోదయ్యాయని, ఇప్పటి వరకు 987.425 కిలోల గాంజా పట్టుకొని, సుమారు 2 కోట్ల 31 లక్షల 31 వేల 750 విలువ గల గాంజ కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఆర్. డి. ఓ.వినోద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గన్నారు.

# విద్యార్థుల విద్యభివృద్ధికి కృషి చేయాలి

జననినాదం,కెరమెరి21: విద్యార్థుల విద్యాభి వృద్ధికి కృషి చేయాలని తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు అన్నారు. శనివారం మండలంలోని అనార్ పల్లి ఆశ్రమ పాఠశాల, సుర్దాపూర్ ఎం,పియుపిఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్బంగా ఆయా పాఠశాలల్లోని తరగతి గదులను పరిశీలించారు. విద్యాభోదన తీరుపై ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు. అనార్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో మెనూ వివరాలు అడిగి తెల్సుకున్నారు. వంటకు వినియోగించే సరుకులను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ పాటించి, వంట తాజా



కూరగాయలు వినియోగించాలన్నారు. వంట పాత్రలు, వంట గదిని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాలలో సిబ్బంది పాల్గన్నారు.

## కేంద్రహోం మంత్రి అమిత్‌షా చేసిన

# వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనము

**జననినాదం,ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి21:** బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనమని ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆత్రంసుగుణక్క, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటీవల రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ గారిపై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్బంగా అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ నినాదాలు చేసారు.అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఒక దేశ హోం మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడడం దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లేనన్నారు. దేశ చరిత్రలో భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ చేష్టతో మన రాజ్యాంగం మీద, మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయ్యిందని అన్నారు. కేవలం పార్లమెంటులో అనుకోకుండా చేయి తాకినందుకే రాహుల్ గాంధీ పై కేసులు పెట్టి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అణిచివేసే ప్రయత్నం ఇలాంటి చర్యలపై ప్రజలు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని,మంత్రి పదవికి తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, మావల మండల అధ్యక్షుడు



చంద్రశేఖర్, అంబేద్కర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీం వాగ్మరే, శోభబాయి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, ముభారక్, నలిమెల నవీన్,ఇర్ఫాన్,భరత్ వాగ్మరే, నారయణ షిండే,ఫెరోజ్ ఖాన్,నరసింహా చారి,అలీం,ఫైయాజ్,వసీం,,రంజిత్ ,కిరణ్,విశాల్, పరమేశ్వర్, అబ్దుల్లా, సంగీత్, ఖమర్,జుబేదా,సనాబాయి,సర్దార్,పొచ్చిరాం,షారుఖ్, జమిల్,షాను,అఫ్సర్,తదితరులు పాల్గన్నారు.

# బ్యాంకుల నందు భద్రతా చర్యలు తీసుకోవాలి

**సీసీటీవీలు, మోషన్స్ సెన్సార్, అత్యాధునిక అలారం పద్ధతులను ఏర్పాటు చేసుకోవాలి.**

**తెలంగాణ గ్రామీణ బ్యాంకు జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన అదనపు ఎస్పీ బి సురేందర్ రావు.**

**- జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**

**జననినాదం,ఆదిలాబాద్,21:** ప్రతి ఒక్క బ్యాంకు నందు భద్రతా చర్యల్లో భాగంగా ఉన్నతమైన నూతన అత్యాధునిక పరికరాలను వినియోగిస్తూ ఖచ్చితత్వంతో భద్రతా చర్యలను చేపట్టాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామీణ మండలం రామాయి తెలంగాణ గ్రామీణ బ్యాంకు నందు వారం రోజుల కిందట అంతరాష్ట్ర దొంగల ముఠా దొంగతనానికి యత్నించగా బ్యాంకు సిబ్బందితో భద్రత చర్యలపై, ఏర్పాటుపై సమీక్షించి పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఈరోజు సాయంత్రం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు అదనపు ఎస్పీ బి సురేందర్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు జిల్లా మేనేజర్లు మరియు రీజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బ్యాంకు స్ట్రాంగ్ రూముల నందు, వాల్టల నందు కీలకంగా గోడలను కాంక్రీట్తో నిర్మించి దఅఢంగా ఉండాలని సూచించారు. రాత్రి సమయాలలో చుట్టుపక్కల ప్రాంతాలలో పూర్తిగా కనిపించే విధంగా లోపల బయట సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాంకు లాకర్ రూమ్ నందు సెన్సార్లను, కెమెరాలను అమర్చి వాటిని తరచూ పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు. దొంగతనాలను నివారించడానికి ప్రజల వద్ద ఎలాంటి నమ్మకాన్ని పోగొట్టుకోకుండా ఖచ్చితమైన భద్రతా చర్యలను పాటిస్తూ ఉండాలని సూచించారు. ముఖ్యంగా సిసిటీవీ కెమెరా లను



మోషన్ సెన్సార్ లను అత్యధికంగా నూతన సాంకేతికతను కలిగిన పరికరాలను ఉపయోగించాలని సూచించారు. వీలైతే బ్యాంకు ల నందు రాత్రి సమయాలలో సెక్యూరిటీ గార్డులను వాచ్మెన్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అలారం మోగినట్లయితే చుట్టుపక్కల వాళ్లకు వినబడే విధంగా ఎక్కువ శబ్దం కలిగిన అలారాలను ఏర్పాటు చేయాలని బ్యాంకు దొంగతనానికి ఎత్నించిన వెంటనే గ్రామంలో చురుకుగా ఉండే ప్రజలకు బ్యాంకు అధికారులకు పోలీసు అధికారులకు అలారం వచ్చే విధంగా ఉండే సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాంకుల అంతర్గత భద్రతను పాటించవలసిన నియమాలపై వివరాలను బ్యాంకు అధికారుల వద్ద తెలుసుకున్నారు. ఒక అలార పద్ధతి దొంగల చెడగొట్టబడిన ఇంకొక పద్ధతి ద్వారా అలారం వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు సునీల్ కుమార్, డి సాయినాథ్, ఏ వెంకటేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ అధికారి ప్రభుదాస్, జిల్లాలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

# అంగన్వాడీల ద్వారా పిల్లల సంక్షేమానికి చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి21:** జిల్లాలోని అంగన్వాడీల ద్వారా పిల్లల సంక్షేమం, ఆరోగ్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండలం నంబాల గ్రామపంచాయతీ పరిధిలోని 5వ నంబర్ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సక్షం అంగన్వాడి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పెయింటింగ్ పనులు వచ్చే వారంలోగా పూర్తి స్థాయిలో చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోహాఆసిఫాబాద్ శిశు అభివఅద్ధి అధికారి, రెబ్బెన మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గన్నారు.

# పిఆర్‌టియు టీస్ సభ్యత్వానికిరాజీనామా



జననినాదం, కెరమెరి21: శనివారం కెరమెరి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన పీ ఆర్టియు టీస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘంలోని పలువురు మాట్లాడుతూ వ్యక్తి గత కారణాల తోహా పీ ఆర్టీయు టీ ఎస్ సంఘానికి,ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాన చేస్తున్నట్లు తెలిపారు. ఇక నుంచి ఆ సంఘానికి తమకు ఎలాంటి సంభందం లేదని ప్రకటించారు.జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సుమారు 15 మందిహా ఉపాధ్యాయహా సంఘ నాయకులుహా రాజీనామాలను పంపించారు. ఈ కార్యక్రమం లో ఆడే మౌనిక, కల్పన, విటోభ, నరేష్, ధన్ లాల్, విద్యాసాగర్, నగేష్ తదితరులు పాల్గన్నారు.

# ఈ నెల 24న మినీ జాబ్ మేళా

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి21:** జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికఅష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.బి.ఐ. కార్డ్ జీనియస్ కన్సల్టెంట్ లిమిటెడ్ సంస్థ వారి ఆధ్వర్యంలో మంచిర్యాల, గోదావరిఖని, ఆసిఫాబాద్, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాలలో పని చేసేందుకు 100 బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎస్. ఎస్. సి. నుండి ఏదేని డిగ్రీ కలిగి ఉండాలని, 19-30 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440514962, 9502786438, 9160608476 నెంబర్ లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# జననినాదం

ఆదివారం
22-12- 2024



## సమ్మె విరమణకు ప్రభుత్వం చొరవ చూపాలే

### ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి భరత్ భూషణ్

**జననినాదం, కెరమెరి21:** సిఆర్టీల సమ్మె విరమణకు ప్రభుత్వం చొరవ చూపాలని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి భరత్ భూషణ్ అన్నారు. శనివారం కెరమెరి మండల కేంద్రంలోఆసంఘ నాయకులతో కలిసి మాట్లాడారు. సియార్టీలను రెగ్యులర్ చేయాలనే ప్రధాన డిమాండు తో గత ఐదు రోజులుగా చేస్తున్న సమ్మెతో విద్యార్థులుచదువుకు దూరమవుతున్నారని తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో నిరుపేద ఆదివాసీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. సియార్టీలు సమ్మె కు దిగడంతో గిరిజన విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే టెన్త్ విద్యార్థులకు సిలబస్ పూర్తి చేసి, రివిజన్ చేయాల్సి ఉండగా సి,ఆర్టీల సమ్మె పదో తరగతి చదివే విద్యార్థుల పై ప్రభావం చూపుతుందని ఆరోపించారు. గిరిజన సంక్షేమ శాఖలో ని పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా సిఆర్టీలు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు మూత పడ్డాయన్నారు. బడు ల్లో చదవాల్సిన విద్యార్థులు రోడ్ల పై ఆటలాడే పరిస్థితి నెలకొందని వాపోయారు. పేద గిరిజన విద్యార్థులు గ్రామాల్లో, రోడ్లపై5రోజులు



గా తమ డిమాండ్ లను పరిష్కారించాలని సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్లు వ్యహరిచడం సరి కాదన్నారు. మరో రెండు నెలల్లో వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం సియార్టిల సంఘాలతో చర్చలు జరిపి, సమ్మె విరమణ కు చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమం లో పెందోర్ మోతీరాం, సోము,మాజీ సర్పంచులు తొడసం జగన్నాథ్ రావు,రాయి సంటర్ సర్ మేడి కుంరం అంబారావు. శంకర్, జాడి మధుకర్, పోచయ, తదితరులు పాల్గన్నారు.

## చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలి

### మాజీ ఎంపీపీ పెందూర్ మోతీరాం

**జననినాదం,కెరమెరి21:** మండలం లో వివిధ గ్రామాల్లోకి చేపట్టిన అభివృద్ధి పనులకు సంభందించిన బిల్లులు వెంటనే చెల్లించాలని మాజీ ఎంపీ పీ పెందూర్ మోతీరాం అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల తో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలం లోని పలు పలు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల్లో విద్యుత్, నీటి సరఫరా, ప్లోరింగ్ తదితర పనులను చేపట్టినట్లు తెలిపారు. పనులు పూర్తి చేసి ఆరు నెలలు గడుస్తున్నా నేటికి బిల్లులు చెల్లిందలేదన్నారు. అప్పులు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేసి బిల్లులు రాక తీవ్రఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఎన్ ఆర్ ఈజీఎస్ లో భాగంగా వివిధ గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్ల, మట్టి రోడ్ల బిల్లులు సైతం నేటి వరకు చెల్లించలేదని ఆరోపించారు. బిల్లులు చెల్లింపులో ఆలస్య చేయడం తగదన్నారు.



ఇప్పటి కైనా ఉన్నాతాధికారులు స్పందించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంభందించిన బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం సాంగ్వి మాజీ సర్పంచ్ తొడసం జగన్నాత్ రావు, కుంరం అంబరావు, భరత్ భూషణ్,బుచ్చన్న,మధుకర్, శంకర్ తదితరులు పాల్గన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్లప్రత్యేకశ్రద్ధవహించాలి

### సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుపా

జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి21: ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సమగ్ర గిరిజన అభివఅద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం జిల్లాలోని తిర్యాణి మండలం సుంగాపూర్ లోని సాటిలైట్ సెంటర్, గిన్నెదరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బాలికల ఆశ్రమ పాఠశాల, ఓల్డ్ దంతపల్లి, భీంజిగూడ గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పరిసరాలు, రిజిస్టర్లు, రికార్డులు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచుతూ నూతన కామన్ డైట్





కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గఅహాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వలు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, వైద్య చికిత్సను సకాలంలో అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రికార్డ్ అసిస్టెంట్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంక్షేమ పట్ల ప్రత్యేక దఅష్టి సారించాలని, శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో మందులు, పౌష్టిక ఆహారం అందించి సాధారణ పిల్లల స్థితికి వచ్చేలా సమన్వయంతో కఅషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గన్నారు.

## క్రమశిక్షణ, నీతి నిజాయితీతో విధులు నిర్వర్తించాలి

### సిబ్బందితో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్పీ

జననినాదం,నిర్మల్ జిల్లా ప్రతినిధి 21: సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణ, నీతి, నిజాయితీతో పనిచేసిన ఉద్యోగులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. కొత్తగా పోలీస్ స్టేషన్‌కు పంపిన వారి డ్యూటీల గురించి రివ్యూ నిర్వహించారు. సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలి అనే అంశాలు వివరించారు. మెన్, ఉమెన్ అని తేడా లేకుండా విధులు నిర్వహించాలని, పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని, మానసికంగా, శారీరకంగా దఅఢంగా ఉండాలని సూచించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి



తీసుకురావాలని సూచించారు. నీతి, నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. జాయినింగ్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు నేర్చుకున్న విధుల గురించి వారితో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సెట్ కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏఎస్పీ అవినాష్ కుమార్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఐటీ, డీసీఆర్బీ, మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గన్నారు.

## ఆధునిక పద్ధతిలో సాంప్రదాయ పంటలు సాగు చేయాలి

### సహజ సిద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**జననినాదం,నిర్మల్ జిల్లా ప్రతినిధి21:** ఆధునిక పద్ధతులలో సంప్రదాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత పథకం-2024, కింద జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న కార్యాచరణపై వ్యవసాయ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక పద్ధతుల ద్వారా సాంప్రదాయ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో వరి, జొన్న, నూనె గింజలు, పప్పు ధాన్యముల విస్తీర్ణం పెంచాలని, అలాగే అధిక దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకుగాను కార్యాచరణ అమలుకు కోటి రూపాయల నివేదిక ఆమోదించామని తెలిపారు. కఅత్రిమ ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం దెబ్బ తినడంతో పాటు, వాటి ద్వారా పండిన పంటలు అనేక రకాల వ్యాధులకు కారణమవుతాయని తెలిపారు. ఇప్పటికే ప్రజలంతా సేంద్రీయ ఉత్పత్తుల వైపు మల్లుతున్నారని తెలిపారు. సహజ సిద్ధ ఎరువులతో పండించిన పంటలకు విపణిలో మంచి గిరాకీ ఉందన్నారు. రైతులందరికీ సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యంపై అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు విస్తఅత స్థాయిలో అవగాహన కల్పించి, సహజ సిద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వేప నూనెను పంటల ఎరువుగా విరివిగా ఉపయోగించడం వల్ల అధిక దిగుబడులు సాధించి, లాభాలు పొందవచ్చునన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం సంఘాల వారిచే ఈ



వేప నూనె తయారీ ప్రారంభించి ఇరువర్గాలు లాభం పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్న రైతులను గుర్తించి, సంఘాలను ఏర్పాటు చేసి లబ్ధి పొందే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న మరింత మంది రైతులను గుర్తించి, 'రైతుల ద్వారా రైతులకు అవగాహన' అనే విధానం ద్వారా సేంద్రియ పంటలను సాగుపై అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలకు ఆసక్తి ఉన్న రైతులను తీసుకెళ్లి మెలకువలను నేర్పాలని, సేంద్రియ పద్ధతుల్లో చిరుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహించాలాన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లలో సేంద్రియ ఉత్పత్తుల ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం కడెం వ్యవసాయ శాఖ విత్తన ఉత్పత్తి కేంద్రానికి మంజూరైనా పట్టా పాస్ బుక్ ను అధికారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, మార్క్ఫెడ్ డిఎం ప్రవీణ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

### పేద పక్షాన ప్రజాపాలన కొనసాగుతుంది

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

### లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

జననినాదం,నిర్మల్ జిల్లా ప్రతినిధి 21: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు శనివారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ప్రజా పాలన అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, కౌన్సిలర్లు శనిగారపు నరేష్,



సోన్, దిలావర్పూర్, మామడ, నర్సాపూర్ మండలాల అధ్యక్షులు మధుకర్ రెడ్డి, సాగర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, లక్ష్మంచంద జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, నిమ్మ సాయన్న, అరుగుల రమణ, కటకం రాజారెడ్డి, కొట్టె శేఖర్, సబా కలీం, కొంతం గణేశ్, అంగూరు మహేందర్, ఈసవేని మనోజ్, చిన్నయ్య, గుల్లే రాజన్న, మేకల నరేష్ తదితరులు పాల్గన్నారు.

## అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఫారెస్ట్ రేంజ్ అధికారి సరోజ రాణి ♦ పేదలకు దుప్పట్లు పంపిణీ

జన నినాదం, తిర్యాణి 21:అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని గిన్నెధరి ఫారెస్ట్ రేంజ్ అధికారి సరోజ రాణి అన్నారు. తిర్యాణి మండలంలోని మంగీ గ్రామ పంచాయతీ పరిధిలో గిన్నెదరి అటవీ క్షేత్ర పరిధిలో విధులు నిర్వహిస్తున్న అడవి శాఖ అధికారుల సామాజిక సేవలో భాగంగా శనివారం నిరుపేదలకి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్ల పెంపకం వల్ల అనేక లాభాలు ఉన్నాయని, చెట్లను పెంచాలే తప్ప నరకరాదని ఆమె పేర్కొన్నారు. రాబోయే వేసవి దఅష్ట్యా రైతులు పంట పొల్లలోని వ్యర్థ పదార్థాలకు నిప్పు పెట్టినప్పుడు అటవీ ప్రాతంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిందంగా తేనె, ఇప్పపువ్వు, తునికి ఆకు సేకరణలో ఎండు ఆకులకు నిప్పు పెట్టడం వల్ల అటవీ ప్రాంతమంతా విస్తరిస్తే నష్టం వాటిలే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఒకవేళ ఎవరైనా అక్రమంగా అటవీ సంపద తరలిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని వివరించారు. అనంతరం ఆదివాసి సేన కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కోట్నక గణపతి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు ఏజెన్సీ ప్రాంత చట్టాలకు అనుగుణంగా పనిచేయాలని, ఎలాంటి అభివఅద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్న పెసా చట్టం ప్రకారం గ్రామ సభ తీర్మానం అనంతరం పనిచేయాలన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసిలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించే



విధంగా అటవీ శాఖ అధికారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాయి సెంటర్ జిల్లా సర్మేడి కుర్సెంగా మోతిరం మోతిరం, తుడుం దెబ్బనాయకులు గణపతి, గిన్నెధరి సార్మేడి ఆడా తాను రావు, స్థానిక మాజీ సర్పంచ్ రాయిసిడం సోంబాయి శంకర్, మాజీ ఉప సర్పంచ్ ఆత్రం బజ్జీరావు, పేసా మొబైల్ జార్ తుంరం రాంశావ్, ములక్కల మంద మాజీ సర్పంచ్ ఉయిక అర్జుబాయి, తిర్యాణి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, అటవీశాఖ అధికారులు షావాజ్, ఉప అటవీ క్షేత్ర అధికారి రవీంధర్ ఎఫ్ఎస్ఓ, వేణిగోపాల్ రెడ్డి ఎఫ్ఎస్ఓ, లక్ష్మణ్ ఎఫ్ఎస్ఓ, సురేష్ ఎఫ్ఎస్ఓ రవి, మధుకర్, సురేష్, కఅష్ణ చైతన్య, వంశీ, క్షేత్రస్థాయి అధికారులు, గ్రామ పటేల్ అర్క చిన్ను, యూత్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు రాయిసిడం వినోద్ తదితరులు పాల్గన్నారు.

## వైభవోపేతంగా సుంగాపూర్ భీమయ్యక్ స్వామి మహోత్సవాలు

### ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్

**జననినాదం,తిర్యాణి 21:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలోని సుంగాపూర్ గ్రామంలో ఆదివాసుల ఆరాధ్య దైవంగా భావించే సుంగాపూర్ భీమయ్యక్ స్వామి మహొత్సవాలు అట్టహాసంగా ఆరంభమయ్యాయి. ఈ మూడు



రోజుల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన సంగతి తెలిసిందే. వివిధ ప్రాంతాల నుండి అశేష భక్తజనం విచ్చేనన్తున్నదనే యోచనతో ఆలయ ప్రాంగణంలో విస్తఅత సన్నాహాలు చేపట్టారు. ఎట్టకేలకు శుక్రవారం నాటికి రెండు రోజుల జాతర భక్తుల కోలాహలం మధ్య మహా ఘట్టం ముగిసింది. శనివారం మూడో రోజు జాతర మహొత్సవాలలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ పాల్గన్నారు. ముందుగా ఆదివాసి సంస్కఅతి సాంప్రదాయ వాయిద్యాలతో అనిల్ గౌడ్ కు జాతర నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు.



అనంతరం ఆయన భీమన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో నిర్వహించే కబడ్డీ, వాలీబాల్ పోటీలలో పాల్గన్నారు. ఆటలను తిలకించి క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాగా ఈ మూడు రోజుల జాతర ఉత్సవాలకు అనిల్ గౌడ్ సొంత వ్యయంతో ఏర్పాట్లు చేయడం విశేషం. ఈ ముగింపు జాతర కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తారి సాగర్, మండల నాయకులు పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు పడిగెల అమర్, ఆలయ కమిటీ సభ్యులు టేకం భగవంత్ రావు, మాజీ సర్పంచ్ టేకం పాండు బాయి మారుతి, భీమ్ రావు, మారుతి, పావుగా క్రీడ నిర్వాహణ కమిటీ టేకం మారుతి గ్రామస్తులు పాల్గన్నారు.

# దేవరకోట ఆలయంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు పూజలు

జననినాదం,నిర్మల్ జిల్లా ప్రతినిధి 21: ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన దేవరకోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ పండితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని అన్నారు. ఇందులో ఆలయ కమిటీ చైర్మన్ కొండ శ్రీనివాస్, ధర్మకర్తలు నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, కౌన్సిలర్లు శనిగారపు నరేష్, సోన్, దిలావర్పూర్, మామడ నర్సాపూర్ మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి, సాగర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్,



లక్ష్మంచంద జెడ్ పి టి సి ఓస రాజేశ్వర్, నిమ్మ సాయన్న, అరుగుల రమణ, కటకం రాజారెడ్డి, కొట్టె శేఖర్, సబా కలీం, కొంతం గణేష్, అంగూరు మహేందర్ ఈసవేని మనోజ్, చిన్నయ్య, గుల్లే రాజన్న మేకల నరేష్ తదితరులు పాల్గన్నారు.

# గుడిహత్నూర్ బాలిక కిడ్నాప్.. గ్రామంలో టెన్షన్, టెన్షన్

## గ్రామస్తుల దాడిలో తీవ్రంగా గాయపడిన సీఐ, ఎస్సై

## ఇంటికి నిప్పు.. అదనపు బలగాలతో రంగంలోకి దిగిన డీఎస్పీ

జననినాదం,గుడిహత్నూర్ 21:మానసిక స్థితి సరిగా లేని మైనర్ బాలికను ఓ యువకుడు కిడ్నాప్ చేసి తన ఇంట్లో దాచి ఉంచిన ఘటన మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సీ కాలనీకి చెందిన చట్ల పోశెట్టి అనే యువకుడు తమ ఇంటి పక్కనే ఉన్న మానసిక స్థితి సరిగా లేని మైనర్ బాలికను తన ఇంట్లో దాచి పెట్టాడు. కూలి పనులకు వెళ్లి వచ్చిన బాలిక తల్లిదండ్రులు తమ కూతురు కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్ కి వెళ్లి పోలీసులకు తెలుపగా అనుమానంతో పోశెట్టి ఇంటికి వెళ్లి చూడగా అమ్మాయి గదిలో బంధించి ఉంచిన విషయాన్ని గమనించిన పోలీసులు తలుపు పగలగొట్టి అమ్మాయిని బయటకు తీశారు.కాలనీవాసులకు సమాచారం అందించగా కాలనీవాసులు పెద్ద మొత్తంలో అతని ఇంటి ముందు గుమిగుడి ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లగా నిందితుడిని బయటకు తీసి తమకు అప్పగించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు బాలిక కుటుంబ సభ్యులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు ససేమిరా ఒప్పుకోలేదు. దీంతో ఇచ్చోడ సీఐ భీమేష్, గుడిహత్నూర్ ఇచ్చోడ ఎస్సైలు మహేందర్ తిరుపతి ప్రజలను వారించే ప్రయత్నం చేసినప్పటికీ మహిళలు, పెద్ద ఎత్తున తిరగబడడం తో పరిస్థితి ఉధఅతంగా మారింది. ఒక్కసారిగా ప్రజలు రాళ్లదాడికి దిగడంతో దాడిలో సీఐ భీమేష్ తల పగలగా ఇచ్చోడ ఎస్ఐ



తిరుపతి కాలికి తీవ్ర గాయం అయింది. పరిస్థితి అదుపు తప్పడంతో లాఠీఛార్జ్ చేసి ప్రజలను చెదరగొట్టి నిందితుడిని పోలీసు వాహనంలో పోలీస్ స్టేషన్కు తరలించారు. తీవ్రంగా గాయపడ్డ సీఐ, ఎస్ఐలను కూడా ఆదిలాబాద్ రిమ్స్కు చికిత్స నిమిత్తం తరలించారు. ఈ రాళ్ల దాడిలో ఇచ్చోడ ఎస్సై వాహనం ధ్వంసం అయింది. ఇంట్లో బందీగా ఉన్న బాలికను సైతం అదిలాబాద్ రిమ్స్కు చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ఉట్నూర్ డిఎస్పి నాగేందర్ ప్రత్యేక బలగాలను గుడిహత్నూర్కు తరలించి బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. ఈ సంఘటనలో నిందితుని ఇంటిని కాలనీవాసులు నిప్పంటించారు.





# ఇందిరమ్మ ఇళ్లు యాప్ నుంచే సేవలు



హైదరాబాద్, డిసెంబర్ 20,: సాంకేతిక రంగం విపరీతంగా పెరిగిపోయింది. చదువుతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్లు ఉంటున్నాయి. ఇక 5ఉ కూడా అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వాలు, ఆయా ఉద్యోగ సంస్థలు వారి వారి పనులను యాప్ ల ద్వారా చేయించుకుంటున్నాయి. ఒక మార్కెటింగ్ ఉద్యోగి ఒక ఊరికి వెళ్లి అక్కడి నుంచి ఒక పావలా పోస్ట్ కార్డుపై కంపెనీ అడ్రస్ రాసి పోస్ట్ చేస్తేనే సదరు ఉద్యోగి మార్కెటింగ్ కోసం ఆ ఊరికి వెళ్లేవాడని కంపెనీ నమ్మేది. ఇప్పుడు ఆ పరిస్థితిలో మార్పు వచ్చింది. సదరు ఊరికి వెళ్లి ఆ షాపు వారి ఫొటో కొట్టి అప్ లోడ్ చేస్తున్నారు. ఇలా చాలా విషయాల్లో మార్పులైతే జరిగాయి. సాంకేతికత పెరగడంతో పనుల్లో కూడా వేగం పెరిగింది. మనిషి ఈ జమానాలో స్వయంగా చేయాల్సిన పని స్విచ్ లను నొక్కడమే. ఈ సాంకేతికతను ప్రైవేట్ సంస్థలు, పెద్ద పెద్ద ఆర్గనైజేషన్స్ మాత్రమే వాడుతుండేవి. కానీ ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా?లు వీటినే ఎక్కువగా ఉపయోగిస్తున్నాయి. చాలా కార్యక్రమాలకు సపరేట్ గా యాప్ లను తయారు చేసి వాటి నుంచి వివరాలు నమోదు చేసి చెక్ చేస్తున్నారు.ఇటీవల ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇండ్లు' అనే యాప్ ను తయారు చేసింది. గతంలో 'ప్రజా పాలన'లో తీసుకున్న అర్జీలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ యాప్ ను ఉపయోగిస్తున్నారు. ప్రజా పాలనలో తీసుకున్న అర్జీల్లో ఇండ్లు లేని వారి వివరాలను పరిశీలించి వారికి ఒక రోజు ముందు ఫోన్ చేసి రోజు తర్వాత వచ్చి ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో వివరాలు నమోదు చేసుకుంటారు. ఈ యాప్ నుంచి తీసుకున్న వివరాలు నేరుగా ప్రభుత్వానికి వెళ్తాయి. అక్కడి పెద్దలు పరిశీలించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారుఇలా చాలా విషయాలకు ప్రభుత్వాలు సొంతంగా యాప్ లు తయారు చేస్తున్నాయి. ఇలానే తెలంగాణ ప్రభుత్వం ఒక యాప్ ను తీసుకురాబోతోంది. ఈ యాప్ ద్వారా ప్రభుత్వానికి సంబంధించి చాలా పనులు వేగంగా పూర్తవుతాయి. అంటే మీరు ఏదైనా ప్రభుత్వ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే సమీపంలోని కార్యాలయం వెళ్లి చేసుకోవాలి. గంటల గంటల సమయం వృథా.. పనులు కూడా వేగంగా కావడం లేదు. దీంతో ప్రభుత్వం ఒక యాప్ ను తీసుకువస్తుంది.అయితే ఈ యాప్ ను పంచాయతీ పరిధిలో వినియోగించనున్నారు. జనన, వివాహ, మరణ, ఇంటి నిర్మాణ అనుమతి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఇలా చాలా పథకాలు, సర్టిఫికెట్లు మొత్తం 20 రకాలకు సంబంధించి ఈ యాప్ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. దీని పేరు 'మై-పంచాయతీ' అని పెట్టబోతోందట. వీటితో పాటు గ్రామ సమస్యలపై కూడా ఇందులో ఫిర్యాదు చేయవచ్చట. ఇది వస్తే ప్రభుత్వం, వినియోగదారులపై భారం తగ్గుతుందని చర్చ జరుగుతోంది.

# ప్రత్యేక తరగతులు నిర్వహించండి

## ప్రిన్సిపాల్ ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి

జననినాదం,నిజామాబాద్ 21:ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీ ల విద్యార్థిని, విద్యార్థులు వస్తున్న విద్యార్థులలో చదువులో వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తురుమలపూడి రవికుమార్ అన్నారు. శనివారం జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయంలో నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు 90 రోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలలో ఇదివరకే సిలబస్ పూర్తి చేసినందున మరోసారి రివిజన్ తో పాటు ప్రయోగశాలలో ప్రయోగాలను అన్నిటిని పూర్తి చేయాలని ఆదేశించారు.అవసరమైతే ప్రయోగశాలలో అవసరమైన ముడి పదార్థాలను సమకూర్చుకోవడానికి ఇంటర్ బోర్డు డబ్బులు సమకూరుస్తుందని అన్నారు. యూనిట్ టెస్టులలో వచ్చిన మార్కుల ను ఆధారంగా చేసుకుని అర్ధ సంవత్సరం పరీక్షలలో వచ్చిన మార్కులను దఅష్టిలో పెట్టుకొని వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణతో పాటు ఎంసెట్,



ఎప్సెట్ తరగతులు కూడా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శుద్ధ వహిస్తూ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని దానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. పిల్లలకు అర్థం కానీ సబ్జెక్టులో పదే పదె బోధించి, పరీక్షలు నిర్వహించి వారి భవిష్యత్ ను తీర్చి దిద్దాలని అన్నారు. ప్రతి విద్యార్థి యొక్క హాజరు పట్టికను నిర్వహించడంతోపాటు మార్కులను ప్రతి సబ్జెక్టులలో పరిశీలించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పాల్గన్నారు.

# శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా నిర్వహించడం మన జాతికే గర్వకారణం

## హావార్డ్ ఇనస్టిట్యూషన్స్ ప్రిన్సిపాల్ శశికళ,

## ఘనంగా హావార్డ్ హైస్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు

జననినాదం,నిజామాబాద్21: శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా నిర్వహించడం మన జాతికే గర్వకారణం అని శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా నిర్వహించడం మన జాతికే గర్వకారణం అని హావార్డ్ ఇనస్టిట్యూషన్స్ ప్రిన్సిపాల్ శశికళ అన్నారు.శనివారం స్థానిక రోటరదగర నందు గలహావార్డ్ హైస్కూల్ లో ముందస్తు గణత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల మోడల్స్,గేమ్స్, పజిల్స్ మధ్య వేడుక ఘనంగా సాగింది. ఈ






సందర్భంగా హావార్డ్ ఇనస్టిట్యూషన్స్ ప్రిన్సిపాల్ శశికళ మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు విద్యార్థినీ విద్యార్థుల్లో గణితంపట్ల భయాన్ని పోగొట్టి, సులువుగా అవగాహన పెంచుతాయని వివరించారు.కరస్పాండెంట్ టీ వీ.ఆర్ మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత పోటీరంగంలో మ్యాథ్స్, ఫిజిక్స్ యొక్క ప్రధానపాత్ర ఉందని, పిల్లలు వీటిల్లో ప్రాధాన్యత పొందితే ఏరంగంలోనైనా, ఏ పోటీ పరీక్షల్లోనైనా తేలిగ్గా నెగ్గగలరని అభిప్రాయపడ్డారు. మహోన్నత గణిత విద్వాంసుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా నిర్వహించడం మనజాతికేగర్వకారణమన్నారు.విద్యార్థినీవిద్యార్థుల సాంసఅతిక కార్యక్రమాలు, సరదాగా తల్లిదండ్రులు ఆడిన ఆటల మధ్య వేడుక ఘనంగా సాగింది. ఇందులో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థికి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.


# విధులు సక్రమంగా నిర్వహించాలి

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## ఆసుపత్రులలో పరిశుభ్రత పాటించాలి

## డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ హరీష్ రాజ్

జననినాదం, బెల్లంపల్లి 21: వైద్య సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఆయన పర్యటించారు. పట్టణంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న అపరిశుభ్రతపై మండిపడ్డారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆరోగ్యకేంద్రం నిర్వహణ తీరు ఏమాత్రం బాగోలేదన్నారు. గదుల్లో, పరిసరాల్లో చెత్త పేరుకు పోయి ఉండటాన్ని చూసి ఆయన అసంతఅప్తి వ్యక్తం చేశారు.



ఇప్పటికైనా విధులు సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు. విధులకు గైర్హాజరు అయితే వారిపై కఠిన చర్యలుతీసుకోవడంజరుగుంతుందన్నారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ సుచరిత, వైద్యులు ఉన్నారు.


# 13వ బెటాలియన్ లో ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం



జననినాదం,మంచిర్యాల జిల్లా ప్రతినిధి 21:జిల్లాలో గుడిపేట 13 బీఎన్ టీజీ ఎస్పీ బెటాలియన్ లో తొలి ప్రపంచ ధ్యాన దినోత్సవం కమాండంట్ వెంకటరాములు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండంట్ వెంకటరాములు మాట్లాడుతూ ప్రస్తుత జీవన శైలిలో ఎదుర్కొంటున్న ఒత్తిళ్ళకి ధ్యానం సమగ్ర పరిష్కారం చూపుతుందని, ఆరోగ్యకరమైన సమాజానికి ద్యానం దోహదం చేస్తుందన్నారు. డిసెంబర్ 21 ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం దేశానికి గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండంట్ లు నాగేశ్వరరావు, కాళిదాసు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ట్రైనర్స్, బెటాలియన్ అధికారులు, సిబ్బంది, ట్రైనీ కానిస్టేబుల్స్ పాల్గన్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.

# మూర్ఖపు నిర్ణయాల పర్యవసానం



'సింగిల్ సిట్టింగ్‌తో ఓకే అయిన స్క్రిప్ట్ ఇది. కామెడీ తప్ప అన్ని వేరియేషన్స్సూ నా పాత్రలో ఉంటాయి. 'నాంది' తర్వాత డిఫరెంట్ సినిమాలు చేయాలనుకున్నాను. అలాంటి సమయంలో దొరికిన కథ ఇది.' అని అల్లరి నరేశ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'బచ్చల మల్లి'. సుబ్బు మంగాదేవి దర్శకుడు. రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మాతలు. ఈ నెల 20న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు. 'గమ్యం'లో గాలిశీను ఎలా గుర్తుండిపోయాడో, బచ్చల మల్లి కూడా అలా పదేళ్లపాటు గర్తుండిపోతాడని, ఈ క్యారెక్టర్ ఇంపాక్ట్ ఓ రేంజ్‌లో ఉంటుందని అల్లరి నరేశ్ చెప్పారు. ఇంకా మాట్లాడుతూ 'బచ్చల మల్లి అనేది నిజజీవిత పాత్ర. తను ఇప్పటికీ ఉన్నాడు. ఊళ్లో గొడవలన్నీ తన గొడవలుగా ఫీలై, అందరితో మాటలు పడుతూ, దెబ్బలు తింటూ తిరిగే మనిషి తను. అతని జీవితంలోని మూడు సంఘటనలను తీసుకొని వాటి ఆధారంగా ఓ కొత్త సబ్జెక్ట్‌ని తయారు చేశారు సుబ్బు. మూర?త్వంతో తీసుకునే తొందరపాటు నిర్ణయాల పర్యవసానం ఎలా ఉంటుందో ఇందులో చూపించాం. ప్రతి ఒక్కరూ రిలేట్ చేసుకునేలా నా పాత్ర ఉంటుంది. ఇందులో చక్కని మెసేజ్ కూడా ఉంది' అని పేర్కొన్నారు.

1995 నుంచి 2005 వరకూ పదేళ్ల వ్యవధిలో జరిగిన కథ ఇదని, ఇందులో ట్రాక్టర్ డ్రైవర్‌గా కనిపిస్తానని, కావేరీ అనే అమ్మాయి బచ్చులమల్లి జీవితంలోకి ప్రవేశించాక అతని జీవితం ఎలాంటి మలుపు తీసుకుంది? అనేది ఇందులో ఆసక్తికరమైన అంశమని, సుబ్బు దర్శకత్వం, విశాల్ శేఖర్ సంగీతం, రిచర్డ్ ఎం.నాథన్ కెమెరా పనితనం, రాజేష్ దండా నిర్మాణ విలువలు ఈ సినిమాకు ప్రదాన బలాలని అలరి నరేశ్ చెప్పారు.

# లాపతా లేడీస్ ఔట్.. ఆస్కార్స్ రేసులో సంతోష్



లాస్ ఏంజిల్స్: ఆస్కార్స్ రేసునుంచి హిందీ చిత్రం లాపతా లేడీస్ ఔటైంది. 97వ అకాడమీ అవార్డుల కోసం భారత్ నుంచి బెస్ట్ ఇంటర్నేషన్ ఫీచర్ క్యాటగిరీలో ఎంట్రీ ఇచ్చిన ఆ సినిమా తుది జాబితా నుంచి తప్పుకున్నది. కిరణ్ రావు డైరెక్షన్ చేసిన ఈ ఫిల్మ్‌కు ఆస్కార్స్ షార్ట్‌లిస్టులో చోటు దక్కలేదు.

15 చిత్రాల షార్ట్‌లిస్టు నుంచి అయిదింటిని తుది రేసుకు ఎంపిక చేస్తారు. అయితే 15 చిత్రాల లిస్టును బుధవారం అకాడమీ ప్రకటించింది. లాపతా లేడీస్ ఆ లిస్టులో లేకున్నా.. ఇండియాకు చెందిన ఫిల్మ్‌మేకర్ సంధ్యా సూరి తీసిన సంతోష్ అనే చిత్రానికి షార్ట్‌లిస్టులో చోటు దక్కింది. ఈ ఫిల్మ్‌లో ఇండియన్ స్టార్స్ షాహనా గోస్వామి, సునితా రాజ్వార్ నటించారు. అయితే ఈ ఫిల్మ్ యూకే తరపున ఆస్కార్స్‌కు ఎంట్రీ ఇచ్చింది. ఎమిలియా పెరిజ్(ఫ్రాన్స్), ఐయామ్ స్టిల్ హియర్(బ్రెజిల్), యునివర్సల్ ల్యాంగ్వేజ్(కెనడా), వేవ్స్(చెక్ రిపబ్లిక్), ద గర్ల్ విత్ ద నీడిల్(డెన్మార్క్), ద సీడ్ ఆఫ్ ద సాక్రెడ్ ఫిగ్(జర్మనీ), టచ్(ఐస్‌ల్యాండ్), నీక్యాప్(ఐర్లాండ్), వెర్మిగ్లో(ఇటలీ),ఫ్లో(లత్వియా), ఆర్మండ్(నార్వే), ఫ్రమ్ గ్రౌండ్ జీరో(పాలస్తీనా), దహోమే(సెనిగల్), హౌ టు మేక్ మిలియన్స్ బిఫోర్ గ్రాండ్‌మా డైస్(థాయిలాండ్) చిత్రాలు ఇంటర్నేషనల్ ఫీచర్ కేటగిరీలో పోటీపడుతున్నాయి. జనవరి 17వ తేదీన తుది ఆస్కార్ నామినేషన్లు ప్రకటించనున్నారు.

# ప్రభాస్ సినిమాలో అనుష్క వేసుకున్న బికినీ గురించి తల్లి సంచలన కామెంట్స్?





అప్పట్లో టాలీవుడ్ సీనియర్ ప్రముఖ హీరోయిన్ అనుష్క క్రేజ్‌అంతా ఇంతా కాదు. అందం, నటన, డ్యాన్స్‌లోనే కాకుండా మంచితనానికి కూడా కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. నాగార్జున, రవితేజ, గోపిచంద్, ప్రభాస్ వంటి అనేక మంది స్టార్ హీరోల సరసన నటించి.. ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది. ఇక బాహుబలి సినిమాలో అనుష్క శెట్టి యాక్టింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. మొదటి పార్ట్‌లో ప్రభాస్‌కు భార్యగా.. రెండో భాగంలో తల్లిగా నటించి.. జనాల్లో విపరీతమైన క్రేజ్ దక్కించుకుంది. కానీ బాహుబలి చిత్రం తర్వాత స్వీటీ స్పీడ్ తగ్గించిందని చెప్పుకోవచ్చు. అరుంధతి వంటి సినిమాలతో నట విశ్వరూపాన్ని చూపించిన ఈ బ్యూటీ ప్రజెంట్ ఘాటీ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాకు క్రిష్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి పోస్టర్లు కూడా వదులుతూ ఘాటీపై భారీ హైప్ పెంచేస్తున్నారు మేకర్స్. ఇకపోతే అనుష్క అండ్ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ బిల్లా సినిమాలో కలిసి నటించిన విషయం తెలిసిందే. ఇందులో స్వీటీ బికినీ మాదిరి డ్రెస్ ధరించింది. కాగా దీనిపై తన తల్లి ఎలా స్పందించిందో అనుష్క తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. వాస్తవానికి అమ్మకు చాలా సంప్రదాయంగా ఉండటమంటేనే ఇష్టమని.. బిల్లా మూవీలో నన్ను ఆ డ్రెస్సింగ్‌లో చూసి ఏం అంటుందో అని కాస్త టెన్షన్‌గా ఫీల్ అయ్యానన తెలిపింది. కానీ అమ్మ కామెంట్స్ విన్నాక నిజంగా షాక్ అయ్యానని పేర్కొంది. ఇంకాస్త స్టైలిష్‌గా కనిపించొచ్చు కాదా.. సగం పద్ధతిగా, సగం మోడ్రన్‌గా ఆ డ్రెస్సులేంటని అనడంతో ఆశ్చర్యపోయానని నటి వెల్లడించింది. ప్రస్తుతం అనుష్క శెట్టి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.





# టాప్ 3 లోకి పుష్ప




బాక్సాఫీస్ వద్ద 'పుష్ప 2' అస్సలు ఆగడం లేదు. మొదటి ఆరు రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ సినిమా ఇప్పుడు తర్వాతి ఐదు రోజుల్లోనే రూ.1400 కోట్ల మార్కును కూడా దాటేసింది. 11 రోజుల్లోనే రూ.1400 కోట్ల మార్కును దాటింది. వసూళ్లలో ఆల్ టైమ్ టాప్ ఇండియన్ సినిమాగా నిలవడం కోసం రేసును ప్రారంభించింది.

రూ.2000 వేల కోట్లు పైగా వసూలు చేసిన 'దంగల్' టాప్ ప్లేస్‌లో ఉంది. రూ.1800 కోట్లకు పైగా వసూలు చేసిన 'బాహుబలి 2' రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఇప్పుడు 'పుష్ప 2' కూడా 11 రోజుల్లో రూ.1400 కోట్లకు పైగా వసూలు చేసి టాప్-3కి చేరుకుంది.ముఖ్యంగా 'పుష్ప 2' హిందీ వసూళ్ల జాతర ఇప్పట్లో ఆగేలా లేదు. 11వ రోజు కూడా ఈ సినిమా హిందీ వెర్షన్ రూ.54 కోట్ల నెట్‌ను వసూలు చేసింది. ఇది ఒక హిస్టారికల్ రికార్డు. మొత్తంగా 11 రోజుల్లో రూ.561 కోట్ల నెట్ వసూళ్లను 'పుష్ప 2' హిందీ వెర్షన్ సాధించింది. ఇక్కడ కూడా అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ సినిమాల్లో మూడో స్థానాన్ని 'పుష్ప 2' సాధించింది. మొదటి మూడు స్థానాల్లో రూ.627 కోట్లు వసూలు చేసిన 'స్త్రీ 2', రూ.585 కోట్లు వసూలు చేసిన 'జవాన్' ఉన్నాయి. ఇంకో మూడు నాలుగు రోజుల్లో ఈ రికార్డును కూడా 'పుష్ప 2' దాటేసే అవకాశం ఉంది.సినిమా రన్ పీక్‌లో ఉండగానే 'పీలింగ్స్' వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాకు సంబంధించిన వీడియో సాంగ్‌ను టీ-సిరీస్ విడుదల చేసింది. ఇప్పటికే ఈ పాటకు సంబంధించిన ఎడిట్స్ కూడా ట్విట్టర్‌లో ప్రారంభం అయిపోయాయి. సినిమాలో ఈ సాంగ్ పెద్ద హిట్ అయింది. ఇప్పుడు వ్యూస్ పరంగా కూడా సెన్సేషన్ సృష్టించే అవకాశం ఉంది'పుష్ప 2' లాంటి పెద్ద హిట్ కొట్టిన తర్వాత ఎవరికైనా నెక్ట్స్ ఏంటి? అనే ప్రశ్న తలెత్తడం సహజం. అల్లు అర్జున్ ఇప్పుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయడానికి సిద్ధం అవుతున్నారు. త్రివిక్రమ్ ఇప్పటివరకు టచ్ చేయని జోనర్‌లో సినిమా చేస్తున్నట్లు నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇప్పటికే ప్రకటించారు. 'పుష్ప 2' సినిమా లాంటి పెద్ద సక్సెస్ తర్వాత అల్లు అర్జున్ నటిస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# మానవ గాత్రంతోనే అది సాధ్యం!



స్వరకర్తగా, గాయకుడిగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడు రమణ గోగుల. కెరీర్‌లో ఎన్నో సూపర్‌హిట్ ఆల్బమ్స్ అందించిన ఆయన గత కొన్నేళ్లుగా ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఆయన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో 'గోదారి గట్టు..' అనే గీతాన్ని ఆలపించారు. ఈ పాట మ్యూజిక్ చార్ట్స్‌లో అగ్రభాగాన కొనసాగుతున్నది. ఇప్పటికే 27 మిలియన్ల వ్యూస్‌ను దక్కించుకుంది. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'సంక్రాంతికి వస్తున్నాం' జనవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా రమణ గోగుల పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'నేను యూఎస్‌లో ఉంటున్నా. వ్యక్తిగత జీవితంలో బిజీ కావడం వల్ల ఇండస్ట్రీకి దూరంగా ఉన్నా. నేను యూఎస్‌లో ఉన్నప్పుడు చిత్ర సంగీత దర్శకుడు భీమ్స్ కాల్ చేసి తప్పకుండా పాట పాడాలని కోరాడు.

సాంగ్ పంపిస్తే రెండుసార్లు విన్నా. చాలా బాగా నచ్చింది. అందులో కొత్తదనంతో పాటు మంచి ఫీల్ ఉందనిపించింది. దాంతో తప్పకుండా పాడాలని నిర్ణయించుకున్నా' అన్నారు. చాలా మంది ఫోన్ చేసి పాట బాగుందని, వాయిస్‌లో అదే మ్యాజిక్ ఉందని పొగడటం ఆనందంగా ఉందని, వెంకటేష్ కూడా ఫోన్ చేసి పాట గురించి మెచ్చుకున్నారని రమణ గోగుల తెలిపారు. మళ్లీ మ్యూజిక్ డైరెక్షన్ చేయడానికి సిద్ధంగా ఉన్నానని, తన వద్ద వినూత్నమైన ఐడియాస్ ఉన్నాయని, మంచి కథ, దర్శకుడు కాంబినేషన్ సెట్ అయితే తప్పకుండా కంపోజింగ్‌కు సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. టెక్నాలజీ వల్ల మ్యూజిక్ కంపోజింగ్‌లో మార్పులొచ్చాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సింగర్ అవసరం లేకుండా పాటను తయారుచేయొచ్చని, అయితే పాట తాలూకు ఆత్మ ఆవిష్కృతం కావాలంటే మావన గాత్రంతోనే సాధ్యమని రమణ గోగుల అభిప్రాయపడ్డారు. విదేశాల్లో మల్టీనేషనల్ కంపెనీల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డాటా ఎనలిటిక్స్ ప్రాజెక్ట్స్‌లో బిజీగా ఉండటం వల్ల సినిమాలకు గ్యాప్ వచ్చిందని ఆయన వివరించారు.

# అందాల రాక్షసి



ఇండస్ట్రీలో 90శాతం సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక సంయుక్త మీనన్. రాశి కన్నా వాసి ముఖ్యమన్నట్టు ఆచితూచి సినిమాలను ఎంచుకుంటూ ముందుకెళ్తున్నది ఈ మలయాళ మందారం. ప్రస్తుతం సౌత్‌లో అన్ని భాషలూ కలిపి ఓ అరడజను సినిమాలు ఈ అమ్మాయి చేతిలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఇటీవలే ఓ తెలుగు సినిమాకు ఈ ముద్దుగుమ్మ పచ్చజెండా ఊపేసిందట. పైగా అది లేడీ ఓరియెంటెడ్ సినిమా అని సమాచారం. రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ చిత్రానికి యోగి దర్శకుడు. ఈ సినిమాకు 'రాక్షసి' అనే టైటిల్‌ని అనుకుంటున్నారట. ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈ టైటిల్‌ని రిజిస్టర్ కూడా చేయించినట్టు తెలుస్తున్నది. ఇందులో సంయుక్త పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని వినికిడి. పేరుకు తగ్గట్టే వైల్డ్‌గా ఈ పాత్ర బిహేవ్ చేస్తుందట. అందుకే ఈ కథకు 'రాక్షసి' అనే టైటిల్ అనుకుంటున్నారు. ఈ సినిమా నిర్మాణంలో కూడా సంయుక్త భాగస్వామిగా ఉంటారని తెలుస్తున్నది.